క్లుప్తంగా

నీటి సరఫరా ప్రారంభం


సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీరు

సాక్షి స్పందన

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన చిచ్‌ధరి పంచాయతీ పరిధిలోని సేవాదాస్‌నగర్‌లో 'తాగునీటికి తండ్లాట' శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. గ్రామానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేశారు. చేతిపంపు మరమ్మతు చేసి నీటి ఎద్దడిని తీరుస్తామని అధికారులు పేర్కొన్నారు.

కొలాం జనజాగృతి సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న వరుణ్‌రెడ్డి

ఉట్నూర్‌రూరల్: మండలంలోని సాలేగూడ గ్రామంలో బుధ, గురు, శుక్రవారాల్లో నిర్వహించే కొలాం జనజాగృతి సమ్మేళన కరపత్రాలను ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఉదయం 11:30 గంటలకు సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొలాం సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె


సమ్మెలో వీవోఏలు

ఇంద్రవెల్లి: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ వీవోఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. స్థానిక ఐకేపీ కార్యాలయం ఎదుట వారి సమ్మె సోమవారం నాటికి 29వ రోజూ చేరింది. వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఫెరోజ్, వీవోఏలు చంద్రకాంత్, జైపాల్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ విజయవంతం చేయండి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో జూన్ 6న నిర్వహించే విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ దుర్గం శేఖర్ కోరారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం నేతలతో కలిసి బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఎన్నికైన కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం అభినందనీయమన్నారు. విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ సభకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి నర్సిములు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సామన పెల్లి నర్సిములు, మీసాల స్వామి, కోశాధికారి దశరథ్, సభ్యులు శ్రీనివాస్, వాసు, కృష్ణ, రాము పాల్గొన్నారు.

పరామర్శ

ఎదులాపురం: ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వంతెన కాంతారావును ఖానాపూర్‌లోని ఆయన నివాసంలో జిల్లా నాయకులు సోమవారం పరామర్శించారు. ఇటీవల కాంతారావు కాలు విరిగింది. చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి పొందుతున్నాడు. జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజులు ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

బోథ్: మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ముత్యం రెడ్డి సోదరుడు బండారి భోజారెడ్డి ఇటీవల మృతిచెందారు. మాజీ ఎంపీపీని ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర మాజీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి సోమవారం పరామర్శించారు. సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, శంభుగూడ సర్పంచ్ శంభు, పెందూర్ లక్ష్మణ్‌రావు, మారుతి తదితరులు ఉన్నారు.

తస్మాత్ జాగ్రత్త..

- పంట చేలలో దొంగల వరుస చోరీలు
- మోటార్లు, విద్యుత్ తీగల అపహరణ
- సోలార్ బ్యాటరీలు కూడా..
- ఆర్థికంగా నష్టపోతున్న రైతులు


జామిడి శివారులో దుండగులు ధ్వంసం చేసిన సోలార్ బ్యాటరీలు

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లో వరుస చోరీలతో రైతులు బెంబేలెత్తుతున్నారు. పంట చేన్లలో వ్యవసాయ పరికరాలు, విద్యుత్ మోటార్లు, తీగలు, స్టార్టర్, ఫ్యూజ్‌లు, సోలార్ బ్యాటరీలు, పైపులు, స్ప్రింక్లర్లను దొంగలు ఎత్తుకెళ్తున్నారు. రాత్రి సమయంలో చోరీలు జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు సాగునీరందించేందుకు వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన వ్యవసాయ పరికరాలు, అడవిపందుల బెడద నుంచి పంట రక్షించుకోవడానికి ఏర్పాటు చేసుకున్న సోలార్ బ్యాటరీలు, తదితర సామగ్రిని ఎత్తుకెళ్లడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

తాంసి, భీంపూర్ మండలాల్లో..

తాంసి మండలం హస్నాపూర్, వడ్డాడి, పొన్నారి, జామిడి, సావర్గాం, తాంసి, కప్పర్ల, భీంపూర్ మండలంలోని కరంజి, వడూర్, గోముత్రి, అంతర్గాం గ్రామాలు మహారాష్ట్రను అనుకొని ఉన్నాయి. గ్రామాలకు దూరంగా రోడ్డు పక్కన ఉన్న పంటచేన్లలో అధికంగా చోరీలు జరుగుతున్నాయి. వ్యవసాయ పరికరాలు, సామగ్రి చోరీకి గురవుతుండడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఒక్కో మోటార్ ధర రూ.20వేల నుంచి రూ.35 వేలు, రూ.10 వేల విలువ గల సోలార్ బ్యాటరీలు ఉన్నాయి. చేన్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగలను పోలీసులు పట్టుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

వరుస చోరీలు ఇలా..

- ఈనెల 6న తాంసి మండలం జామిడి గ్రామంలో రైతులు పంట చేలలో ఏర్పాటు చేసిన సోలార్ కంచెను దొంగలు ధ్వంసం చేశారు. రూ.10వేల విలువ గల రెండు బ్యాటరీలను ఎత్తుకెళ్లారు. ఆ తర్వాత బండల్‌నాగాపూర్ గ్రామ శివారులోని ఆలయంలో చోరీకి పాల్పడ్డారు.
- ఈనెల 10న భీంపూర్ మండలం కరంజి(టి) శివారులో బక్కి సతీశ్, పంజాబ్, వికాస్ యాదవ్ రైతుల పంటచేలలో విద్యుత్ కాపర్ వైర్లను దుండగులు ఎత్తుకెళ్లారు.
- గత రెండు నెలల క్రితం తాంసి మండలం కప్పర్ల గ్రామంలో పడాల పోచ్చన్నకు చెందిన చేల్లో ఉన్న పత్తి మూటలను ఎత్తుకెళ్లారు.
- గతంలో తాంసిలో రోడ్డు పక్కన ఉన్న పంటచేల్లో బోరుబావిలో వేయడానికి తీసుకువచ్చిన విద్యుత్ మోటార్ ఎత్తుకెళ్లారు.

రాత్రి కాపలాగా ఉంటున్నా



జొన్న పంటను అడవిపందుల బారి నుంచి రక్షించుకోవడానికి రూ.11వేలతో సోలార్ కంచె ఏర్పాటు చేశా. గత వారం క్రితం సోలార్ బ్యాటరీని దుండగులు ఎత్తుకెళ్లారు. పంటచేలలో వస్తువులు ఉంచాలంటే భయమేస్తుంది. దొంగల భయంతో పంటచేలకు రాత్రిపూట కాపలాగా ఉంటున్నా. – హరీశ్, రైతు, జామిడి గ్రామం

త్వరలో పట్టుకుంటాం

పంటచేలలో దొంగలు వ్యవసాయ పరికరాలు దొంగలించడంతో రాత్రి సిబ్బందితో గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. గ్రామాల్లో అపరిచితులు సంచరిస్తే సమాచారం అందించాలి. పంటచేల వద్ద రైతులు కాపలాగా ఉండాలి. త్వరలో దొంగలను పట్టుకుంటాం. – లాల్‌సింగ్‌నాయక్, ఎస్సై, తాంసి

దేశానికే దిక్సూచిగా తెలంగాణ పథకాలు

- ఎమ్మెల్యే జోగు రామన్న


కండువా కప్పుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: దేశానికే దిక్సూచిగా నిలుస్తున్న తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. మావల గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన వారికి గులాబీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలించిన కాంగ్రెస్, ప్రస్తుతం పాలిస్తున్న బీజేపీలు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎంపీపీ గండ్రత్ రమేశ్, నాయకులు నల్ల రాజేశ్వర్, ఏ వన్, మెట్టు ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ఆదిలాబాద్‌టౌన్: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని వాయిస్ ఆఫ్ మీడియా సభ్యులు కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జోగు రామన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సందేశ్ భరద్వాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించడంతోపాటు పిల్లల చదువుకు సంబంధించి ఫీజు రాయితీ, హెల్త్‌కార్డు, లైఫ్ ఇన్సూరెన్స్, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా చూడాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సంఘం ఉపాధ్యక్షుడు ఎండీ మోహసిన్, సభ్యులు రవీందర్, డాక్టర్ పద్మాకర్, జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ షఫీ, ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఆసిపుద్దిన్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, ఆశిష్ అగర్వాల్, సల్మాన్‌ఖాన్, ప్రదీప్ కుమార్, మనోజ్, కౌన్సిలర్ పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్‌కు స్థలం కేటాయించాలి

బోథ్: మండల కేంద్రంలో లారీల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించాలని బోథ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ అతికొద్దీన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సాఫీర్ అహ్మద్, కార్యదర్శి సలీం, ట్రెజరర్ తాహెర్ అహ్మద్, ఎండీ జుబేర్, అజహర్, రహీమొద్దీన్, శాహబాజ్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథం ఇవ్వకుంటే ఆందోళనలు


ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రాస్తారోకో చేస్తున్న నాయకులు

- ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు గణేశ్ మహారాజ్

ఆదిలాబాద్‌రూరల్: దేశంలోని ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగ గ్రంథం అందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు అగ్గిమల్ల గణేశ్ మహారాజ్ హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు నాయకులతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఎదుట రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాంగంపై అవగాహన లేకుండా ఉన్నారని అన్నారు. దీనికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేనని విమర్శించారు. దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ ప్రతి పౌరుడికి రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టినా తర్వాత అదనపు కలెక్టర్ నటరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర నాయకుడు అన్నెల లక్ష్మణ్, జిల్లా నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, రామచందర్, గంగన్న, శేఖర్, పవన్, నరేశ్, రాజేశ్వర్, రాజీవ్, నవీన్, అరవింద్, శ్యామల, శ్రీవాణి, హరిప్రసాద్, సంతోష్, గణేశ్, రమేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుపై జాప్యం సరికాదు


మాట్లాడుతున్న లక్ష్మీకాంత్

ఆదిలాబాద్‌రూరల్: బోథ్ నియోజకవర్గంలోని గిరిగామ గ్రామ రైతులు ట్రాన్స్‌ఫార్మర్ కోసం రూ.2.92 చెల్లించినా జాప్యం చేయడం సరికాదని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. రైతు సమస్యలపై బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ స్పందించడం లేదన్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కాగా, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల విభాగంలో జిల్లాస్థాయి అధికారులు లేకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో బీఎస్పీ ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మెస్రం మీనా, మావల మండల కన్వీనర్ సంతోష్, రైతులు పాల్గొన్నారు.

వ్యక్తి వికాసానికి వేసవి శిబిరాలు


హెచ్‌ఎంను సత్కరిస్తున్న ఏసీఎంవో జగన్

ఆదిలాబాద్‌రూరల్: వ్యక్తి వికాసానికి వేసవి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అకడమిక్ మానిటరింగ్ అధికారి జగన్ అన్నారు. పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ సమ్మిట్ (వేసవి శిబిరం) ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఐటీడీఏ పీవో ఆదేశాలతో 15 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరాలు ఎంతో సంతృప్తినిచ్చాయన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ విజయబాబు మాట్లాడుతూ సమాజంలో ఉన్నత శిఖరాలు అందుకున్న వారి విజయాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, ఉపాధ్యాయులు డాక్టర్ ఉదారినారాయణ, జీసీడీవో ఛాయా, శిక్షకులు కమల, నాగమణి, సుజాత పాల్గొన్నారు.

సైన్స్ సమ్మర్ శిక్షణ శిబిరం ప్రారంభం

ఆదిలాబాద్‌టౌన్: వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఆర్ఐ గడ్డం ప్రణీత్‌రెడ్డి కోరారు. వేసవి దృష్ట్యా జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ సమ్మర్ ఉచిత శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ప్రాముఖ్యత, సైంటిఫిక్ టెంపర్ అంశాల గురించి ఈ శిబిరంలో నేర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధిఆరి రఘురమణ, లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ పటాస్కర్, జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెదోడ్కర్ సంతోష్ కుమార్, నూతుల రవీందర్, కోశాధికారి శ్రీధర్ బాబు, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, లింగారెడ్డి, నాగరాజు, సంజీవరెడ్డి, రంజిత్, మెస్రం రాజు, వెంకటేశ్, ఉమాకాంత్, వినోద్ పాల్గొన్నారు.

ఈరోజు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాంసి: భీంపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రావణ్ ఓ ప్రకటనలో తెలిపారు. అర్లి(టి), జందాపూర్ లైన్‌లో 33కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు కారణంగా అన్ని గ్రామాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అట్టహాసంగా సీఎం కప్ పోటీలు ప్రారంభం


బేల: పోటీలను ప్రారంభిస్తున్న రావుత్ మనోహర్


తాంసిలో ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ


నేరడిగొండ: పరిచయం చేసుకుంటున్న జెడ్పీటీసీ


ఉట్నూర్‌రూరల్: ప్రారంభిస్తున్న జైవంత్‌రావు


మావలలో పరిచయం చేసుకుంటున్న జెడ్పీటీసీ


తలమడుగులో..

బేల: జిల్లా వ్యాప్తంగా సీఎం కప్ పోటీలను సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ పోటీలను ప్రారంభించి, ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. బేలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాలీబాల్ పోటీలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి శంకర్, ఎంపీడీవో నేరల్‌వార్ మహేందర్ కుమార్, సర్పంచ్ ఇంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు ఠాక్రే గంభీర్, సతీశ్ పవార్, బండి సుదర్శన్, కోడే విపిన్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తోందని ఆదిలాబాద్ రూరల్ ఎంపీపీ గండ్రత్ రమేశ్, మావల జెడ్పీటీసీ నల్ల వనిత అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆదిలాబాద్ రూరల్, మావల మండల కేంద్రంలో సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు, వసతులు కల్పించారని పేర్కొన్నారు. మండల స్థాయిలో సత్తా చాటి జిల్లా స్థాయి పోటీల్లోనూ రాణించాలన్నారు. డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, ఎంపీడీవోలు లక్ష్మీకాంత్‌రావ్, అరుణ, తహసీల్దార్ శివరాజ్, ఇమ్రాన్, ఎంఈవో జయశీల, ఎంపీవో ఆనంద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో సీఎం కప్ పోటీలను జెడ్పీటీసీ అనిల్ జాదవ్ ఎంపీపీ రాథోడ్ సజన్ ప్రారంభించారు. ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎస్సై సాయన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.

తలమడుగు: బరంపూర్‌లో సీఎం కప్ క్రీడలను జెడ్పీటీసి గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణ లక్ష్మి రాజేశ్వర్ ప్రారంభించారు. తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో రమాకాంత్, సర్పంచ్, భాగిర్థబాయి, ఎంఈవో నారాయణ, ఎంపీవో దిలీప్, ఎంపీటీసీ రమేశ్‌రెడ్డి, రేణుక, ప్రతాప్, గ్రామపెద్దలు కేదారేశ్వరరెడ్డిన్నారు.

తాంసి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు ఎంపీపీ మంజులతో కలిసి ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి, డీఎస్‌వో కిరణ్ కుమార్, ఎంపీడీవో భూమయ్య, తహసీల్దార్ శ్రీదేవి, సర్పంచులు కేశవరెడ్డి, వెంకన్న, కృష్ణ సదానంద్, శంకర్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, రఘు ఉన్నారు.

- భీంపూర్ మండలం అందర్‌బంద్‌లోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జెడ్పీటీసీ సుధాకర్, ఎంపీపీ సంతోష్ ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వినోద్, సర్పంచులు లింబాజీ, బదర్, అనిల్ ఉన్నారు.

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ పాఠశాల గ్రౌండ్‌లో సీఎం కప్ పోటీలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంబించారు. ఎంపీడీవో పుష్పలత, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని కేబీ ప్రాంగణ మైదానంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీపీ జైవంత్‌రావు ప్రారంభించారు. జెడ్పీటీసీ చారులత రాథోడ్, సర్పంచులు, ఎంపీటీసీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండలంలోని జాతర్ల ఆదర్శ క్రీడా పాఠశాల మైదానంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ జయశ్రీ ప్రారంభించారు. ఎంపీడీవో చౌహాన్ రాధ, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, ఎంపీవో మహేందర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ ఈశ్వర్, ఉప సర్పంచ్ సుజాత, ఏపీవో శ్రీనివాస్, కేవల్‌సింగ్, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని రాయిగూడ గిరిజన ఆశ్రమ పాఠశాల్లో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, ఎంపీడీవో సురేష్‌తో కలిసి ప్రారంభించారు. ఎంపీవో హతుల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నార్నూర్: గాదిగూడ మండల కేంద్రంలో సీఎం క్రీడాపోటీలను ఎంపీపీ ఆడ చంద్రకళరాజు, వైస్ ఎంపీపీ యోగేశ్ ప్రారంభించారు. ఎంపీవో సాయిప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యన తోపుడు బండ్లు



ఇచ్చోడ: మండల కేంద్రంలో సోమవారం వారసంతలో తోపుడు బండ్ల చిరు వ్యాపారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. సాయంత్రం రోడ్డు మధ్యన తోపుడు బండ్లను పెట్టుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో గంటల కొద్ది ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతో మండల ప్రజలు మండిపడ్డారు.

సమ్మాన్ సభకు తరలిన విశ్వబ్రాహ్మణులు

నేరడిగొండ: హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో వీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించే విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ సభకు విశ్వబ్రాహ్మణులు తరలివెళ్లారు. జిల్లా విశ్వకర్మ సెల్ కన్వీనర్ రాములు ఆధ్వరంలో బోథ్ నియోజవర్గ విశ్వబ్రాహ్మణులు ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు పయనమయ్యారు. విశ్వకర్మ కష్టాలు గుర్తించి కౌశల్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రధాని మోదీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

కంటి వెలుగు ప్రారంభం


ప్రారంభిస్తున్న సర్పంచ్ రాధిక

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఉచితంగా కళ్లద్దాలు, మందులు అందిస్తారని పేర్కొన్నారు. ఎంపీటీసీ శిరీష్ అశోక్‌రెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్, ఏఎస్ఎం చంద్రకళ, గ్రామస్తులు పాల్గొన్నారు.